
(ఈవారం శృంగార కథ)

# పైలాపచ్చీస్

– లక్ష్మణ్



మనిషనే ప్రాణికి 'అనుమానం' అనేది రానే రాకూడదు. అది వస్తే అతని స్థితి పూర్తిగా మారిపోతుంది.

కల్లుతాగిన కోతిలా......

కాలు కాలిన పిల్లిలా...... మారిపోతుంటాడు.

ఆ సమయంలో తను ఏం చేసాడో? ఏం చేస్తున్నాడో? ఏం చేయబోతున్నాడో? తెలీని విచిత్రమైన స్థితిలో వుంటాడు.

ప్రస్తుతం నిఖిలేష్ పరిస్థితి కూడా అలాగే వుంది.

శోభనం గదిలో అటుఇటు పచార్లు చేస్తున్నాడు నిఖిలేష్.

అతని మనసు అనుమానాగ్నితో కాలిపోతోంది.

బుర్ర ఆలోచనలతో వేడెక్కిపోయింది.

ఆ ఒకే ఒక్క ప్రశ్న అతన్ని ఇంతలా కలవరపరుస్తోంది.

ఆ ప్రశ్న తనలాగే తన భార్యకూడా యౌవ్వనపు తొలిదశలో పైలాపచ్చీసుగా తిరిగిందా???

పై ప్రశ్న నిఖిలేష్ బుర్రలోకి రావడానికి కారణం...? ఉదయం మంగళసూత్ర ధారణ జరిగిపోయాక నిఖిలేష్ తన మిత్రబృందంతో కలిసి పెళ్ళి మండపంలో ఓ మూల కూర్చున్నాడు. సరిగ్గా అదే సమయంలో స్నేహితులు అతనిపై చిలిపి చలోక్తులు విసరసాగారు.

"పురేయ్! మనవాణ్ణి చూశార్రా, శోభనం తంతుని గుర్తుచేసుకుని ఎలా ఉబ్బిపోతున్నాడో" ఒక్కో అక్షరాన్ని నొక్కిపలికాడు నరేంద్ర.

"సెక్స్ విషయాల్లో మగాళ్ళు మూడు రకాలుగా వుంటారు." బామ్మ తన అనుభవాన్నీ, తన చదువుని, రంగరించి తయారుచేసిన థియరీని చెప్పసాగింది. "... ఒకటి అడ్వాన్స్‌డ్‌గా, రెండు నార్మల్‌గా, మూడు డల్‌గా. అతడు ఏ రకమో మనం తెలుసుకుని అతనికి అనుగుణంగా సంసారం చేస్తే ఎలాంటి ఒడుదుడుకులు వుండవు."

"ఆ మాటకి వులిక్కి పడ్డాడు నిఖిలేష్. మిగతా స్నేహితులందరు నిఖిలేష్‌ని టీజ్ చేయడానికి ఎలర్ట్ అయిపోయారు."

"అవున్రోయ్! మన గురువుగారి వొళ్ళు కూడా విరహాగ్నితో కాలిపోతోంది చూడండ్రా!" నిఖిలేష్ నుదుటి మీద చేయిపెట్టి చెప్పాడు వేణుగోపాల్.

"నిజంగా కాలిపోతోందా" గాబరా నటిస్తూ అడిగాడు నరసింహం.

"అబ్బా వూర్కోండ్రా! మనవాడేం వాజమ్మ కాదులే! పెళ్ళికి ముందే అన్నిరుచులు చవిచూసేసాడు" కన్నుగీటుతూ చెప్పాడు రాఘవ.

"అబ్బబ్బ! ఆపండ్రా మీ వెధవ గోల. ఎవరైనా వింటే కొంపలు అంటుకుపోతాయ్" చిన్నగా కసురుకుంటూ చెప్పాడు నిఖిలేష్.

నిఖిలేష్‌కి లోలోపల ఆనందంగానే వుంది. ఏ మగాడికైనా తను చేసిన పైలాపచ్చీసు పనులని ఎవరైనా పొగుడుతుంటే ఎందుకు ఆనందం కలగదు. ఆ సమయంలో నిఖిలేష్ మెల్లిమెల్లిగా గతస్మృతుల్లోకి వెళ్ళిపోసాగాడు. కాదు. స్నేహితులే అతన్ని జబర్దస్తీగా తీసుకెళ్ళారు అంటే సబబుగా వుంటుంది. ఫ్లాష్‌బాక్‌లో కెళ్ళిపోయిన నిఖిలేష్ పెదాలు మెల్లిగా కదిలినై.

"అవును ఫ్రండ్స్! ఆ రోజులు ఎంత హాపీగా వుండేవి. కాలేజీలో చేరిన మొదటి సంవత్సరంలోనే పుష్పవల్లి పరిచయమైంది నాకు. ఆమె అందానికి ముగ్ధులైన కాలేజి కుర్రకారంతా ఆమె వెంట పడేవారు. కాని పుష్పవల్లి నా వెంట పడింది. ప్రేమంటే ఏమిటో నాకు నేర్పించింది. స్త్రీ స్పర్శని తొలిసారిగా చవి చూపించింది.



## పి.టి. ఉష పెళ్ళి

పరుగులరాణి పి.టి. ఉష ఏప్రిల్‌లో పెళ్ళి చేసుకోబోతోంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ప్రముఖ కబాడీ ఆటగాడు వి. శ్రీనివాస్‌ను పెళ్ళి చేసుకుని ఇకమీదట ఎంచక్కా కుటుంబానికీ, ఉద్యోగానికీ అంకితం కావాలనుకుంటోంది ఉష.

ఫలితం......?

డిగ్రీ రెండవ సంవత్సరంలోని మొదటి నెలలో నెల తప్పింది. ఆ విషయాన్ని పసిగట్టిన ఆమె తల్లిదండ్రులు తమ పరువు నిలుపుకోడానికి పుష్పవల్లి చదువు మాన్పించి, గప్‌చిప్‌గా కేరళకి వెళ్లిపోయారు. నేనెంతగా ప్రయత్నించినా వాళ్ల జాడ తెలీలేదు. రెండు కన్నీటి బిందువులు నిఖిలేష్ కళ్లనుంచి క్రిందికి జాలువారినై.

పాపం! పోన్లేరా!! నీ అదృష్టమే బాగాలేదు లేకపోతే పుష్పవల్లి నీకు దక్కకపోయినా కనీసం పద్మావతి అయినా దక్కలేదు ఓదార్పుతూ చెప్పాడు వేణుగోపాల్.

"దానమ్మ! దాని పేరు నా ముందు అసలు ఎత్తొద్దని ఎన్నిసార్లు చెప్పాలి. ఆ వంచకురాలు మనవాడ్ని ఎంతగా నమ్మించి మోసం చేసింది" నరేంద్ర కళ్లు ఎర్రబారిపోయినయి.

"ఇంతకీ ఈ పద్మావతి ఎవరు?" నరసింహం ప్రశ్నించాడు.

"మనందరి డిగ్రీ చదువు పూర్తయ్యాక నీవు బొంబాయి వెళ్ళావు. అప్పుడు మనవాడు బి.ఇడి.లో చేరాడు. అక్కడ పరిచయమైంది ఈ పద్మావతి. మనవాడి అందం, హోదా, డాబు దర్పం చూసి ప్రేమించినట్టు నటించింది. ఆ నటనని నిజమని నమ్మాడు మనవాడు.. ఆమె అడిగినపుడల్లా డబ్బిచ్చేవాడు. ఆమె పరీక్ష ఫీజులన్నీ వీడే కట్టేవాడు. తన ఆడతనాన్ని ఎరగావేసి మనవాడి నుంచి చాలా మట్టుకు కాజేసింది. బి.ఇడి. పూర్తయ్యాక మనవాడే ఒక ఎయిడెడ్ స్కూల్లో జాబ్ కూడా ఇప్పించాడు. తన అవసరాలన్నీ తీరిపోయాక మనవాడ్ని తన దగ్గరికే రానివ్వలేదు" చెప్పటం ఆపి కాస్త వూపిరి పీల్చుకున్నాడు నరేంద్ర.

"ఆ...... ఆ తర్వాతేమైంది?" వుత్సుకతతో అడిగాడు నరసింహం.

ఏమౌతోంది? మనవాడి కథ కంచికి. దాని కథ మరో మల్పుకి చేరింది. ప్రస్తుతం మరో గోరింకతో తిరుగుతోంది. మొన్నీ మధ్య దిల్‌సుఖ్‌నగర్‌లోని హరిద్వార్ లాడ్జింగ్‌లో చూసాను. నన్నుచూసి కూడా చూడనట్టు వెళ్ళిపోయింది.

"పాపం! మనవాడి కథలన్నీ ట్రాజెడీలేనన్నమాట" నిట్టూరుస్తూ చెప్పాడు రాఘవ.

"అన్నీ ఏం కావులే. ఒక సాయిబుల అమ్మాయితో చాలారోజులు పైలాపచ్చీసుగా తిరిగి .తనని పెళ్లి చేస్కోమంటే మనవాడే మొహం చాటేసాడు."

"ఏ... ఎందుకు?" నిఖిలేష్‌ని చూస్తూ అడిగాడు నరసింహం.

ఎందుకేంటి? ఆ అమ్మాయ్ సాయిబులమ్మాయ్. మనవాడు కులం వేరు. అందుకే వీడి తల్లిదండ్రులు హఠాత్తుగా ఈ పెళ్లిచేసారు చెప్పాడు నరేంద్ర.

"ఇహ! చాలించండ్రా!!" అంటూ అక్కడ్నుంచి వాళ్లకి కాస్త దూరంగా వెళ్లి నిల్చున్నాడు నిఖిలేష్. స్నేహితుల మాటలు మాత్రం అతనికి స్పష్టంగా వినిపిస్తున్నాయి.

"మనవాడు లక్కీ ఫెలో!"

"అవును! ఓ చిన్నసైజు గ్రంధసాంగుడు కూడా."

"ఆ అతనిదేం గొప్పకాదులే. టీనేజ్‌లో ప్రతి అబ్బాయ్, అమ్మాయ్ పైలాపచ్చీసుగా తిరగడం సహజమే!. యౌవనంలో చెలరేగే చిలిపి కోరికలని అదుపుచేయలేక తమకి ఎదురుగా కన్పించే వారితో అలా తీర్చుకుంటారు. సమయం, సందర్భం, ధయిర్యం వుంటే ప్రతి ఒక్కరు అలా పైలాపచ్చీసుగా తిరగొచ్చు. కాకపోతే అబ్బాయ్‌లు తమ ప్రతిభని స్నేహితులతో గొప్పగా చెప్పుకుంటారు. కాని అమ్మాయిలు మాత్రం చెప్పుకోరు. కారణం సిగ్గుపోతుందని. మళ్లీ తమని ఎవ్వరూ పెళ్లి చేసుకోరని. దట్సాల్!" పైలాపచ్చీస్ పనులపై తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచాడు నరేంద్ర."

నరేంద్ర ఎనలైజేషన్ సూటిగా వెళ్లి నిఖిలేష్, బుర్రలో ఫిక్స్ అయిపోయింది. అది మెల్లిమెల్లిగా కదులుతూ, కరుగుతూ, తిరుగుతూ ఒక ప్రశ్నలా రూపుదాల్చుకుంది. అదే ప్రశ్నకి జవాబు వెతుకుతూ శోభనం గదిలో పచార్లుచేస్తున్నాడు నిఖిలేష్.

ప్రభావతి శోభనం గదిలోకి వచ్చి గంట గడిచిపోయింది. నిఖిలేష్ భార్యవేపు ఒక్కసారైనా చూళ్లేదు. ఒక్కమాట కూడా మాట్లాడలేదు. కన్నెతనపు ఎన్నో కోరికలతో, వూహలతో ఆ గదిలోకి అడుగుపెట్టిన ప్రభావతికి నిరాశే ఎదురైంది. భర్త ప్రవర్తనకి ఆమె నిశ్చేష్టురాలైంది. స్వర్గపుటంచులు చవిచూడాల్సిన ఆ సమయం వృధాగా కరిగిపోతున్నందుకు దుఃఖం ముంచుకు రాసాగిందామెకి.

అప్పటికే బరితెగించి రెండుమూడుసార్లు కదిపి చూసింది. అయినా లాభం లేకపోయింది. అలా అలా మరో గంట గడిచిపోయింది. సరిగ్గా అదే సమయంలో తనని శోభనం గదిలోకి పంపిస్తూ బామ్మ చెప్పిన మాటలు గుర్తుకొచ్చినయి ప్రభావతికి.

"సెక్స్ విషయంలో మగాళ్లు మూడు రకాలుగా వుంటారు." బామ్మ తన అనుభవాన్నీ, తన చదువుని, రంగరించి తయారుచేసిన థియరీని చెప్పసాగింది. "... ఒకటి అడ్వాన్స్‌డ్‌గా, రెండు నార్మల్‌గా, మూడు డల్‌గా. అతడు ఏ రకమో మనం తెలుసుకుని, అతనికి అనుగుణంగా సంసారం చేస్తే ఎలాంటి ఒడుదుడుకులు వుండవు."

"మరి ఎలాంటి మగాళ్ల వద్ద ఎలా బిహేవ్ చేయాలో నీవే చెప్పు బామ్మ" బామ్మ వద్ద తనకున్న చనువుని ప్రదర్శిస్తూ చిలిపిగా అడిగింది ప్రభావతి.

ఆ సమయంలో బామ్మ చెప్పిన చిట్కా తనకి పనికొస్తుందని ప్రభావతికి తెలియదు.

ఓ పెద్ద ప్రొఫెసర్‌గా ఫోజుపెట్టి చెప్పసాగింది బామ్మ "మగాడు సెక్స్‌లో అడ్వాన్స్‌డ్‌గా వుంటే స్త్రీ నార్మల్‌గా లేదా డల్‌గా వున్నా ఫరవాలేదు. మగాడు నార్మల్‌గా వుంటే స్త్రీ కూడా నార్మల్‌గా వుండాలి. అలాకాక ఒక్కోసారి మగాడు చాలా డల్‌గా వుంటాడు. అలాంటి సమయాల్లో స్త్రీ అడ్వాన్స్‌డ్ అయిపోయి సంసార సుఖాన్ని అనుభవించాలి."

"అదెలా...?" ప్రభావతిలో అనుమానం.

"ఎలా అంటే స్త్రీయే మగాడిలా మారిపోయి భర్తని వుత్సాహపరిచి, వుత్తేజితుడ్ని చేసి, వుద్రేకం కలిగించి అసలు కార్యానికి సంసిద్ధుడ్ని చేసుకోవాలి. అంటే ఆల్మోస్ట్‌గా స్త్రీయే పురుషుడ్ని బలాత్కరించాలి అన్నమాట అచ్చం మగాడిలా......"

ఆ మాటలు గుర్తురాగానే ప్రభావతికి హుషారు కలిగింది. ఒక్కసారిగా ఆడపులిలా తల విదిలించింది. ఆ

"అవును ఫ్రెండ్స్! ఆ రోజులు. ఎంత హాపీగా వుండేవి. కాలేజిలో చేరిన మొదటి సంవత్సరంలోనే పుష్పవల్లి పరిచయమైంది నాకు. ఆమె అందానికి ముగ్ధులైన కాలేజి కుర్రకారంతా ఆమె వెంటపడేవారు. కాని పుష్పవల్లి నా వెంట పడింది. ప్రేమంటే ఏమిటో నాకు నేర్పించింది. స్త్రీ స్పర్శని తొలిసారిగా చవిచూపించింది...?

సమయంలో భర్త ఎలాంటి ఇన్ఫిరియార్టీ కాంప్లెక్స్‌కి గురైవున్నాడో అర్థం చేసుకుందామె. తను ఎలా బిహేవ్ చేయాలో నిర్ణయించుకుని భర్త వేపుకి అడుగులేసింది. భర్త దగ్గిరికెళ్ళి అతన్ని వెనకాల్నుంచి చుట్టేసింది ప్రభావతి.

భార్య చేతులని విడిపించుకోడానికి ప్రయత్నిస్తూ వెనక్కి మళ్ళి చూసేడు నిఖిలేష్. అంతే! అతని కళ్ళు ఆశ్చర్యంతో విస్ఫారితాలైనాయి. ఒళ్ళు జల్లుమంది. రక్తం దౌడాదీసింది.

కారణం...? ఆ సమయంలో ప్రభావతి ఒంటిమీద కనీసం బ్రా, పైంటీ... కూడా లేదు. సంపూర్ణ యౌవనం నిండైన నగ్నత్వంతో నిల్చొని వుందామె.

భార్య చేష్టలు నిఖిలేష్‌కి అర్థం కావడం లేదు. ఆమె నగ్నత్వం చూసినపుడే అతని మతిపోయింది. మత్తు కమ్ముకుపోయింది. ఆమెని అలాగే హత్తుకుపోసాగే డతను.

మరోసారి ప్రభావతి తన చేతులకి పని కల్పించి అతని పైజమా బత్తాలని విప్పింది. అతని మొలనుంచి పైజమాని క్రిందిగా లాగింది. తర్వాత డ్రాయర్‌ని కూడా లాగేసింది. అతని తలని తన స్థనాల మధ్యకి పొదివించేసి వుక్కిరిబిక్కిరి చేయసాగింది. అతనిలో నిద్రాణమైన మగతనాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలను చేయసాగింది ప్రభావతి.

స్త్రీ విచ్చలవిడిగా ప్రవర్తిస్తే ఎంతటి నియమనిష్ఠలు గల మొగాడైనా సరే దాసోహం అవ్వాల్సిందే.

అచ్చం ఇలాంటి సిట్యుయేషన్ చరిత్రలో ఒకసారి, విశ్వామిత్రుడికి కూడా ఎదురైంది. ఆ సమయంలో అతను మేనకకి లొంగిపోయాడు. ఈ సమయంలో నిఖిలేష్ ప్రభావతికి లొంగిపోయాడు.

★ ★ ★

తెల్లవారాక నిద్రలేచాడు నిఖిలేష్. అప్పటికే ప్రభావతి నిద్రలేచి వెళ్ళిపోయింది.

వాడిపోయిన పూలను, కాలిపోయి బూడిదైన అగరొత్తులను, నలిగిన పరుపును చూడగానే గతరాత్రి తాలూకు ఆలోచనలు మళ్ళీ చుట్టుముట్టాయి నిఖిలేష్‌ని.

"ఛీ! ఛీ!! దీనికి నిజంగానే పరాయి పురుషులతో సంబంధాలు వున్నాయి. లేకపోతే 'నిగ్రహంగా' వున్న నన్ను లొంగదీసుకోగలదా! ఎంత చాకచక్యం ప్రదర్శించి నన్ను రెచ్చగొట్టింది?? ఎంత ఎక్టివ్‌గా ఆ కార్యంలో పాల్గొన్నది? పైలాపచ్చీసుగా తిరగందే ఇంతటి అనుభవం వస్తుందా!! చస్తే దీన్తో సంసారం చేయొద్దు. ఈ ముచ్చటాలు వెళ్ళిపోగానే లటోఇటో తేల్చుకోవాలి" మనసులో నిర్ణయించుకుని కాలకృత్యాలు తీర్చుకోడానికి వెళ్ళాడు నిఖిలేష్.

ఆ రోజంతా అన్యమనస్కంగానే వున్నాడు నిఖిలేష్.

రాత్రి అయ్యింది. భోజనాలు ముగిసాక శోభనం తంతు రెండో రోజు కార్యాన్ని సిద్ధం చేయసాగారు ముదుసళ్ళు ప్లస్ పడుచువాళ్ళు.

శోభనం గది అలంకరించటం పూర్తయింది

నిఖిలేష్ గదిలోకి ప్రవేశించాడు. గదిని చూడగానే మళ్ళీ ఆలోచనలు బుర్రని తొలిచేయసాగినయి. గదిలోని

## దొరికిన దొంగ

ఇటీవల స్టార్ నైట్ కోసం అమెరికా వెళ్ళిన దివ్యభారతి శృంగార రంగంలో రెడ్ హేండెడ్‌గా దొరికిపోయిందట. పక్క గదినుండి ఏవో వెర్రి చప్పుళ్ళు విని వచ్చేసరికి అటు పక్క గదిలో వున్న పోపులర్ హెయిర్ డ్రెస్సర్ డూప్లికేట్ కీతో తలుపు తీసి చూస్తే స్థానిక యువకుడితో దివ్య రసకందాయంలో కనిపించిందట.



ప్రతి వస్తువు పాము, బల్లి, తొండ, తేళ్ళు, జెర్రులులా కనిపించసాగినాయతనికి. ఒళ్ళంతా జుగుప్సగా జలదరించసాగింది. కిటికీ దగ్గరికి వెళ్ళి, తలుపులు తెరిచి పెరట్లోకి చూస్తూ నిలుచున్నాడు నిఖిలేష్.

కొద్దిసేపటి తరువాత పెరట్లో ఏవో గుసగుసలు వినిపించసాగినయి. నిఖిలేష్ చెవులు నిక్కరించి ఆ మాటల్ని వినసాగాడు.

"బామ్మా! నాకు భయంగా వుందే" అది ప్రభావతి కంఠం.

"ఓసి పిచ్చిదాన భయమెందుకే? నిన్న ఫస్ట్ టైం కాబట్టి కాస్త డల్‌గా వున్నాడు నీ భర్త. నీవు అడ్వాన్స్‌డ్‌గా బిహేవ్ చేసావ్. శోభనంలోని మాధుర్యాన్ని నీవు చవిచూసి అతనికీ చవిచూపావు. నేడు అతను నార్మల్‌గా వుంటాడు. నీవు నార్మల్‌గా వుండిపో. అంతే!" నచ్చచెప్పింది బామ్మ.

"అది కాదే బామ్మా! నిన్న నేను అలా ప్రవర్తించినందుకు ఆయన ఏమనుకున్నాడో ఏమో? ఆయన ముందుకెళ్ళాలంటేనే నాకు సిగ్గుగా వుంది."

"ఆడది గదిబయట సిగ్గు పడుతూండాలి. గదిలోపల సిగ్గు ఎగ్గొట్టి పచ్చిగా (బరితెగించినట్టుగా) వుండాలి. అలా వుంటేనే మగాడు ఆడదాన్ని వచ్చేది మెచ్చేది. లేకపోతే ఇదెక్కడి పిచ్చిమాలోకమో డల్‌గా వుంటుంది అని పరాయి స్త్రీని ఆశ్రయించే అవకాశాలు వుంటాయి తెలుసా?"

"మా బామ్మ మాట బంగారు బాట" అంటూ బామ్మ కాళ్ళకి నమస్కరించింది ప్రభావతి.

ప్రభావతి బామ్మ మాట్లాడుకున్న మాటలు వినగానే నిఖిలేష్ బుర్రలో 'అనుమాన'మనే పెను భూతం పారిపోయింది. అతని మనసంతా తేలికగా అయిపోయింది. తలుపు చప్పుడవ్వడంతో వెనక్కి తిరిగి చూసాడు నిఖిలేష్. చేతిలో పాలగ్లాస్ పట్టుకుని గదిలోకి వస్తోంది ప్రభావతి.

పరుగునా వెళ్ళి... అమాంతం వాటేసుకుని... ఒక్క వుదుటున భార్యని పైకెత్తేసాడు నిఖిలేష్.

ప్రభావతి చేతిలోని పాలగ్లాసు తొణికింది వాళ్ళిద్దర్నీ తడిపేసినయి పాలు!

క్షీరాభిషేకం తర్వాత ప్రేమాభిషేకం మొదలయింది. తృప్తి చెందారు ఆ దంపతులు. ●

